RNI NO.TELTEL/2010/33275
ప్రజా కలం 15 ANNIVERSARY

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

సోమవారం | 24-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 326 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



సాంకేతిక సమస్యల సత్వర పరిష్కారానికి


## ఇంజనీర్లతో త్రిసభ్య కమిటి

- వేగవంతంగా బిటిపిఎస్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- నిర్ధిష్ట గడువులోగా పనుల్లో వేగం పెంచడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలి
- వేగవంతంగా విద్యుత్తు ఉత్పత్తి పుణరుద్ధరణకు త్రిసభ్య కమిటి దోహదం
-భద్రాద్రి పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు స్థానికులకు అవకాశం
-ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా నాన్ టెక్నికల్ఉద్యోగుల నియామకం
-బొగ్గు బూడిదతో ఇటుకలు తయారీకి యువతకు ప్రోత్సహం
- బిటిపిఎస్ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా కలం ప్రతినిధి)
భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు.

తరువాయి 2వ పేజీలో...

## క్షణక్షణం ఉత్కంఠ



-టన్నెల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీవ్రప్రయత్నాలు
బాధితులను రక్షించేందుకు ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఆర్డీఎఫ్ ప్రయత్నాలు విఫలం

మహబూబ్నగర్, ఫిబ్రవరి 23 (ప్రజా కలం ప్రతినిధి)
నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు అధికార యంత్రాంగం తీవ్రప్ర యత్నాలు కొనసాగిస్తున్నది. ఆదివారం తెల్లవారు జాము నుంచి సహాయ చర్యలు నిర్విరామంగా సాగుతున్నాయి.

తరువాయి 2వ పేజీలో...





యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి

## స్వర్ణ గోపుర శోభ

-యాదాద్రి వాసునకు స్వర్ణ గోపుర శోభ
- వైభవంగా దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేకం
- ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి దంపతులు
-వేద ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు
- రాష్ట్రంలోనే ఎత్తైన స్వర్ణ తాపడ గోపురం ఇదే



యాదాద్రి భువనగిరి
ఫిబ్రవరి 23 ( ప్రజా కలం ప్రతినిధి )
రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా అని అద్భుత ఆవిష్కృతం అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాదగిరిగుట్ట నరసింహుడి స్వర్ణ గోపురాన్ని ఆవిష్కరించారు. అనంతరం కుంభ సంప్రోక్షణ పూజలు చేసి దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. వాన మమలై పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లం తీగల్ లక్ష్మీ నరసింహ చార్యుల అర్చకత్వంలో అర్చకులు మహా కుంభ సంప్రోక్షణను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు గుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి... ప్రధాన ఆలయ ఈశాన్య దిశలో ఏర్పాటు చేసిన యాగశాలను చేరుకొని మహా పూర్ణహుతిలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తర రాజగోపురం నుంచి మెట్ల మార్గం గుండా దివ్య విమాన స్వర్ణ గోపురం పైకి చేరుకున్నారు. ఉదయం11:33 నుంచి 11:56 గంటల వరకు స్వర్ణమయమ సుదర్శన చక్రానికి కుంభ సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. అనంతరం త్రితల గోపురం నుంచి ప్రధాన ఆలయంలోకి చేరుకొని గర్భగుడిలో స్వయంభు నరసింహుడిని దర్శించుకొని. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో భాస్కరరావు. లడ్డు ప్రసాదం స్వామి వారి శేష వస్త్రాలు అందజేసి నరసింహుడి ఫోటోను బహూకరించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రోడ్డు మార్గం గుండా హైదరాబాద్ వెళ్లారు.సీఎం రేవం త్ రెడ్డి వెంటే సి ఎస్ శాంతి కుమారి... ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కర్ రావు, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ డేయిరి డెవలప్మెంట్ చైర్మన్ అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## రైతులు ఆందోళన పడవద్దు

-వ్యవసాయాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి తుమ్మల
-ఈ వారంలో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా - మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా కలం ప్రతినిధి)
రాష్ట్రంలో యూరియా కొరతలేదని, రైతుల ఆందోళనకు గురికావద్దని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. వ్యవసాయాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఈ వారంలో రాష్ట్రానికి మరో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. గత యాసంగిలో రైతులు ఫిబ్రవరి 20 నాటికి 6.9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేయగా, ఈ సారి 8.80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని, గత సంవత్సరం ఫిబ్రవరిలో 1.99 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 నాటికి 2.59 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వము నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిఉండగా, రాష్ట్రానికి 6.81 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని, కేంద్రంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ఎప్పటికప్పుడు పరిస్థితులు వివరిస్తున్నా, రాష్ట్రానికి కేటాయించిన దానిలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా పంపినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే మార్క్ ఫెడ్ వద్ద ఉంచిన 3.08 లక్షల మెట్రిక్ టన్నులతో అవసరం మేరకు అన్ని జిల్లాలకు సరఫరా చేస్తూ ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండ చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇప్పటికే మా అధికారులు కేంద్ర అధికారులను కలవడం జరిగిందని, తాను ప్రత్యక్షంగా సంబంధిత మంత్రివర్యులకు లేఖల ద్వారా మా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన బిజెపి పెద్దలు కూడా ఈ విషయంలో విమర్శలు మాని మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేసేలా తమ వంతు కృషి చేస్తే బాగుంటుందని, పెరిగిన విస్తీర్ణం మరియు వినియోగం దృష్ట్యా రైతుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని తమ వంతు బాధ్యత తీస్కొని, రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్ధతు అందిస్తే మంచిదని హితవు పలికారు.. ఇప్పటికే ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రానికి కేటాయించిన యూరియా వెంటనే



సరఫరా చెయ్యాలని కోరడం జరిగిందన్నారు.గత యాసంగిలో సాగైన పంటల విస్తీర్ణంతో పోల్చుకుంటే, ఈ సారి నీటి వనరులు, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండటం తో ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల విస్తీర్ణంలో 5 నుండి 10 శాతం వరకు వృద్ధి నమోదైనట్టు, యూరియా వాడకం కూడా గతంతో పోల్చుకుంటే ఇప్పటికే 1.9 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా వినియోగించినట్టు మంత్రిగారు తెలిపారు. ఐనప్పటికి రాష్ట్ర ప్రభుత్వము పంటకాలం ప్రారంభం నుండే నిత్యం సమీక్షించుకుంటూ, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సరిపడ యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామని, వెస్సెల్స్ కానీ, రైల్వే wagons కానీ రావడంలో ఎక్కడైనా, ఏదైనా జిల్లాకు ఆలస్యమైతే వెంటనే పొరుగుజిల్లాల నుండి తరలిస్తున్నామన్నారు.
రాష్ట్రంలో ప్రస్తుతం 1.29 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఫిబ్రవరి 22న 3 rake%, 23q 7 , 24q 4 , 25q 7 , 26q 4 , 27q 5 rakes, 28q 4 rakes మొత్తం 81,800 మెట్రిక్ టన్నులు ఈ వారంలో సరఫరా అవుతుందని తెలియజేశారు. అధికారులు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కృత్రిమంగా ఎవరైనా కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా అధికారులను మంత్రిగారు ఆదేశించడం జరిగింది.

## కొత్త లిక్కర్ బ్రాండ్లకు సర్కార్ ఆహ్వానం

విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్న టీజీబీసీఎల్
నాణ్యత, ఆరోపణలు లేనట్టు సెల్ఫ్ సర్టిఫికేషన్ తప్పనిసరి
అభ్యంతరాలపై విచారణ తర్వాత కొత్త బ్రాండ్లకు అనుమతి




హైదరాబాద్, ఫిబ్రవరి 23 : టీజీబీసీఎల్ (తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్) కొత్త లిక్కర్ బ్రాండ్లను ఆహ్వానించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆదివారం నుంచి కొత్త లిక్కర్ కంపెనీల నుంచి దరఖాస్తు లు తీసుకుంటుంది. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్ల నుంచి అర్జీలు స్వీకరించాలని నిర్ణయించారు. దీంతో ఇప్పటివరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలు తమ లిక్కర్ ఉత్పత్తులను తెలంగాణలో అమ్ముకొనే వీలు కలిగింది.

అయితే టీజీబీసీఎల్లో రిజిస్టర్ కానీ కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపుతు న్న తమ మద్యం అమ్మకాల్లో నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి ఆరోపణలు లేవని సెల్ఫ్ సర్టి ఫికేషన్ జతపర్చాలని పేర్కొంది. పలు కొత్త కం పెనీలు తెలంగాణలో మద్యం ఉత్పత్తులను అమ్ముకునేందుకు గతంలోనే టీజీబీసీఎల్ అనుమతి ఇచ్చింది. కానీ కొత్త కంపెనీలపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపేసింది.

కొత్త పాలసీకి శ్రీకారం..

కొత్త లిక్కర్ బ్రాండ్ల ఆహ్వానానికి సంబంధించి ప్రభుత్వం నూతన విధానానికి నాంది పలికింది. కొత్త దరఖాస్తులు ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ను ఆదేశించింది. దీంతో తెలంగాణలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్ల నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి టీజీబీసీఎల్ ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన అర్జీలను 10 రోజుల పాటు ఆన్లైన్లో పెట్టాలని నిర్ణయించారు.

దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. టీజీబీసీఎల్లో రిజిస్టరై ఇప్పటికే సరఫరా చేస్తున్న సప్లయర్లు మాత్రం ప్రస్తుతమున్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. టీజీబీసీఎల్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్శాఖ తెలిపింది.

### సాంకేతిక సమస్యల సత్వర పరిష్కారానికి

# ఇంజనీర్లతో త్రిసభ్య కమిటి

మొదటి పేజీ తరువాయి...

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బిహెచ్ఎల్ కంపెనీ వారు అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించి దానికి అనుగుణంగా పనులు చేయించాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. మరమత్తు పనులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పి.వి శ్రీనివాస్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమైనప్పుడు విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండడానికి స్పేర్ గా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరొక్కటి కొనుగోలు చేస్తున్నామని, దీనికి కూడా టెండర్ పిలిచినట్లు చెప్పారు. ఎలక్ట్రికల్, మెకానికల్ కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.

జెన్కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఏదైనా సంఘటన జరిగి ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. విద్యుత్తు ఉత్పత్తిలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి త్రీ మెన్ కమిటీ నిర్దిష్ట గడువులోగా సమీక్షించి తగిన నివేదికను బోర్డుకు సమర్పించాలని, ఆ తర్వాత బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తిహో పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా దోహదపడాలన్నారు. సరైన నిర్ణయం సకాలంలో తీసుకునే విషయంలో ఆలస్యం కాకుండాత్రి సభ్య కమిటీ ఉపయోగపడుతుందని వివరించారు.

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి బి.హెచ్.ఈ.ఎల్ వారు చేయాల్సిన పెండింగ్ పనులు, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పవర్ ప్లాంట్ కు సంబంధించి బిహెచ్ఇఎల్ వారు చేయాల్సిన పెండింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ పనుల్లో తప్పనిసరిగా వారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. వర్షాకాలం సీజన్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు తడి బొగ్గుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల సంస్థకు నష్టం వస్తుందని అధికారులు పేర్కొనడంతో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ వరకు కొనసాగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల వేగం పెంచాడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలని సూచించారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన పవర్ ప్లాంటు ఛీప్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే ఆ విషయాన్ని తనతో పాటు సీఎండి దృష్టికి తీసుకురావాలన్నరు. ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. పవర్ ప్లాంటులో పని చేయడానికి కావాల్సిన నాన్ టెక్నికల్ కార్మికులను ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా స్థానిక గిరిజనులను నియామకం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఉత్పత్తికి వాడుతున్న బొగ్గు ద్వారా వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్టు వివరించారు. స్థానికి ట్రైబల్ యువతను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడానికి బూడిదతో ఇటుకలు తయారు చేయించే యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపత్యంలో బూడిదతో ఇటుకలు తయారు చేసుకునే యువతకు మంచి లాభం చేకూరుతుందన్నారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి సంబంధించి త్రి-డి వాక్ వే మోడల్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెన్కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానంధం, లక్ష్మయ్య, ఛీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, రత్నాకర్ రావు, పి.వి శ్రీనివాస్, జేవాకూమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులకు పూలదండలను సమర్పించిన వజ్జల చిరంజీవి



మల్కాజిగిరి,ఫిబ్రవరి 23, (ప్రజా కలం ప్రతినిధి)

ప్రతి ఆదివారం మహనీయులకు నివాళులు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా చింతల్ బస్తీ, మల్కాజిగిరి.ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వజ్జల చిరంజీవి స్థానిక ఎస్సీ వెల్ఫేర్ నాయకులతో కలిసి పూలదండలను మహనీయులకు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్,లక్ష్మీ ఆనంద్,కుమారస్వామి, అశోక్ కాంబ్లీ దంపతులు, మేకల నర్సింగ్ రావు, రామరాజు,జయరాం,జంగా రాజు,పిట్ల శ్రీనివాస్, రాజు,రమేష్, యాదగిరి,మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# క్షణక్షణం ఉత్కంఠ



మొదటి పేజీ తరువాయి...

ప్రమాదం జరిగిన టన్నెల్ 14వ కిలోమీటర్కు సమీపంలో 13.5 కిలోమీటర్ల వద్దకు రక్షణ బృందాలు చేరుకున్నాయి. 11వ కిలోమీటర్ల వరకు లోకోట్రైన్లో వెళ్లిన సహాయక సిబ్బంది అక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లారు. 13.5 నుంచి 14 కిలోమీటర్ల మధ్యలో కార్మికులు చిక్కుకొని ఉంటారని సహాయ బృందాల అధికారులు భావిస్తున్నారు. అక్కడి పరిస్థితిని అంచనా వేస్తూ సహాయక చర్యలపై నిపుణులతో చర్చిస్తున్నారు.

ఘటన స్థలానికి వెళ్లేదెలా?

టన్నెల్ కుడి, ఎడమ, పైభాగం నుంచి డ్రిల్లింగ్ చేసి, ఘటన స్థలానికి చేరుకునే సాధ్యాసాధ్యాలపై నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. టన్నెల్లోని మట్టి దిబ్బలను తొలగిస్తున్నారు. 1000 హార్స్పవర్ మోటర్తో నీటిని బయటకు పంపుతున్నారు. సహాయ చర్యల్లో 130 మంది ఎన్డీఆర్ఎఫ్, 24 మంది హైడ్రా, 24 మంది సైనికులు, 24 మంది సింగరేణి రెస్క్యూ టీమ్, 120 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నారు. ఘటన స్థలానికి వెళ్లే దారిలో మట్టి, నీరు అడ్డుపడుతున్నా వాటిని దాటుకుంటూ ముందుకు వెళ్తున్నారు. పైకప్పు కూలిన ప్రాంతానికి 200 మీటర్ల గ్యాప్ ఏర్పడింది. చిక్కుకున్న వారిని పేర్లు పెట్టి పిలిచినప్పటికీ అటువైపు నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదని చెప్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము వరకు కొంతమంది మాటలు రెస్క్యూ బృందాలకు వినిపించినట్టు సమాచారం. ఇప్పుడు ఎటువంటి శబ్దాలు వినిపించడం లేదని తెలుస్తున్నది.

ప్రాణాలతో బయటపడాలని ప్రార్థనలు

సహాయ బృందాల అధికారులు టన్నెల్ బయట అంబులెన్స్లను సిద్ధంగా ఉంచారు. ప్రత్యేక వైద్య బృందాలను రప్పించారు. సొరంగంలో ఆక్సిజన్ అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. చిక్కుకున్న తమవారు క్షేమంగా బయటపడాలని బాధిత కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు. సహాయ చర్యలను మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, జూపల్లి కృష్ణారావు, హైడ్రా కమిషనర్ రంగనాథ్, కర్నూలు కలెక్టర్ సంతోష్, నాగర్కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్, ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

నీటిని తోడుతూ.. బురదను తీస్తూ.. ఆర్మీ రెస్క్యూ ఆపరేషన్

దోమలపెంట , శ్రీశైలం సమీపంలో సొరంగంలో పైకప్పు కూలిపోయిన తర్వాత లోపల చిక్కుకున్న వారిని రక్షించడానికి భారత సైన్యం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. రెస్క్యూ ఆపరేషన్కు తీవ్ర ఆటంకం కలుగుతుంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో నిర్మాణంలో ఉన్న శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పైకప్పు యొక్క ఒక భాగం కూలిపోయిన ఘటనపై అధికారులు ఇచ్చిన సమాచారంతో ఓ బ్లూప్రింట్ తయారు చేశారు. ఈ సంఘటనలో కార్మికులు లోపల చిక్కుకున్నట్లు భావిస్తున్న ప్రదేశాన్ని పాయింట్ ఔట్ చేశారు. ఇక్కడ నుంచి రెస్క్యూ ఆపరేషన్ ఏవిధంగా ఉండాలనే దానిపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి రంగంలోకి దిగారు. స్విఫ్ట్ రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి.తెలంగాణ -ఆంధ్రా సబ్ ఏరియా రెస్క్యూ ఆపరేషన్లను సమన్వయం చేస్తుందని అధికార యంత్రాంగం ప్రకటించింది. సికింద్రాబాద్ నుండి బైసన్ డివిజన్ ఇంజనీర్ టాస్క్ ఫోర్స్ మోహరించారు. అధిక సామర్థ్యం గల పంపింగ్ సెట్లు, సాయుధ గొట్టాలు, ఎక్స్కావేటర్లు, జేసీబీ, బుల్డోజర్లతో కూడిన ఆర్మీ వైద్య బృందాలు, ఇంజనీర్లు శిథిలాలను తొలగించే పనిని యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ప్రమాదం జరిగిన చోట తొలగింపు ప్రక్రియ ప్రారంభం అయిందని ఉన్నతాదికారి ఒకరు తెలిపారు. శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో ఎన్డీఆర్ఎఫ్, ఏస్డీఆర్ఎఫ్ సైన్యం సొరంగం నిర్మాణ కాంట్రాక్టర్లతో కలిసి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారు.రంగంలోకి దిగిన భారత సైన్యం సహాయక చర్యలను వేగవంతం చేయడంతో రెస్క్యూ ఆపరేషన్ వేగంగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. లోపల చిక్కుకున్న వారిని సురక్షితంగా వెలికితీయడం భారత సైన్యానికి సవాల్గా మారింది.

## కరీంనగర్ సమీపంలో చింతకుంట వద్ద ఘోర ప్రమాదం

### - అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టిన బైక్

### - ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

కరీంనగర్ : కరీంనగర్ సమీపంలోని చింతకుంట వద్ద తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ అదుపు తప్పి డివైడర్ను ఢీ కొట్టి రోడ్డుపై పడడంతో బైక్ పై ఉన్న ఇద్దరు యువకుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు గాయపడ్డారు. మృతుడు గాయపడ్డ యువకుడు కరీంనగర్లోని న్యూ శ్రీనగర్ కాలనీకి చెందిన వారుగా గుర్తించారు. ప్రమాద దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ప్రమాదం జరిగి రోడ్డుపై పడ్డ యువకుడు ఒకరు లేచి దారిలో పోయేవారిని ఆపే ప్రయత్నం చేసిన ఎవరు ఆగకుండా వెళ్ళిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది. ప్రమాదం పై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ నేత మాజీ ఎంపీ వినోద్ కుమార్ బహిరంగ లేఖ

కరీంనగర్ :కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసేందుకు మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై కాంగ్రెస్ బిజేపి రాజకీయం చేశాయని బిఆర్ఎస్ నేత మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. మరమ్మత్తుల పేరుతో కాలయాపన చేస్తూ రైతులతో చెలగాటం ఆడొద్దని హితవు పలికారు. కరీంనగర్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడిన వినోద్ కుమార్, కాంగ్రెస్ ప్రభుత్వ తీరు బిజెపి నేతల వైఖరిపై మండిపడ్డారు. కేసీఆర్ నేతృత్వంలో పదేళ్ళు రైతులకు సాగునీటికి డోకా లేకుండేనని, కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రైతులకు నీళ్లు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. మరమ్మత్తులకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అనుమతులకు సంబంధం లేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో డ్యాం ఓనర్ గా తెలంగాణ ప్రభుత్వం ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాయడంతోనే స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నుంచి మేడిగడ్డ అంశం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పరిధిలోకి వెళ్ళిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పాక్షిక కుంగుబాటును చూపించి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక విఫల ప్రాజెక్టుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేయకుండా తక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని కోరారు. బ్యారేజీల శాశ్వత మరమ్మత్తులు పూర్తిచేసి కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లను వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలన్నాలరు వినోద్ కుమార్.

## యూరియా కొరతతో రైతుల ఆందోళన

కరీంనగర్ : అరకొర స్టాక్ తో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతులు క్యూ కడుతున్నారు. రైతులు. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో యూరియా కోసం చెప్పులు క్యూలో పెట్టారు. రైతుకు రెండు మూడు బ్యాగుల కంటే ఎక్కువ ఇవ్వని పరిస్థితి నెలకొంది. జిల్లాలో 42 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అధికారులు ఇండెంట్ పెట్టారు.జిల్లాకు వచ్చిన స్టాక్ 37 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. రైతులు సాగుచేసిన పంటలకు ప్రస్తుతం మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. సరిపడ యూరియా నిల్వలు లేకపోవడంతో ఎక్కువ రేటుకు ప్రైవేట్ ట్రేడర్స్ విక్రయిస్తున్నారు. సహకార సంఘాల్లో 270 రూపాయలకు లభిస్తున్న యూరియా, ప్రైవేట్ ట్రేడర్స్ 330 నుంచి 350 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఎక్కువ రేటు పెట్టి కొందామన్నా దొరకని పరిస్థితులో అన్నదాతలు ఆందోళనకు దిగారు.

# బల్దియా బకాయిలు ఇన్ని కోట్లా?




హైదరాబాద్ : దేశంలో పేదోళ్లకు, ఉన్నోళ్లకు తేడా ఎంతో ఉంటుందని మన కు తెలుసు. అధికారులు, పాలకులు ఉన్నోళ్లకు ఊడిగం చేస్తూ..పేదోళ్లను మాత్రం తమ బానిసలుగా భావిస్తూ ఉంటారు. దేశంలో ప్రజలందరూ పన్నులు కడితేనే పాలన సాగుతుంది. రోడ్లు వేయడం, భవనాలు కట్టడం, కరెంట్, ఇతర సౌకర్యాలు అన్ని పన్ను డబ్బులతోనే. అందుకే ప్రభుత్వాలు పన్నులు కట్టండి అంటూ అవగాహన కార్యక్రమాలు చేస్తుంటాయి. అయితే ఈ అవగాహన ఒక్క పేదోళ్లకే అనిపిస్తుంటుంది. ఎందుకంటే నీతిగా, నిజాయితీ పన్నులు కట్టేది పేద, మధ్యతరగతి వాళ్లే. వీరు పన్నులు కట్టకుంటే కరెంట్ ఆపేస్తాం..తలుపులు పీక్కెళ్తాం.. మంచినీటి నల్లా బంద్ చేస్తాం.. అంటూ అధికారులు హెచ్చరిస్తుంటారు. అయితే ధనవంతులకు ఇవన్నీ ఏవీ ఉండవు. వారు కోట్ల రూపాయలు కట్టకపోయినా వారికి సేవలు అందుతూనే ఉంటాయి. ఎప్పుడో ఒకసారి బకాయిల లిస్ట్ పెడుతుంటారు. అవి చూస్తే మనం కంగుతినాల్సిందే.. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ ప్రాపర్టీ ట్యాక్స్(ఆస్తి పన్ను) వసూల్లకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు షాకింగ్ విషయాలు వెల్లడించారు. జీహెచ్ఎంసీకి కొంత మంది కోట్ల రూపాయల పన్నులు ఎగవేసినట్టు అధికారులు గుర్తించారు. అందులో కీలక సంస్థలు ఉండడం విస్తుగొలుపుతోంది. ఏళ్లుగా పన్నులు చెల్లించకపోవడంతో అవి కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు నిర్ధారించారు. బకాయిల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ లో ఈ సంచలన విషయాలు వెల్లడయ్యాయని చెబుతున్నారు అధికారులు. ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించనవి వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఒక్క ఖైరతాబాద్ జోన్ పరిధిలోనే 100 మందికి రెడ్ నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. నోటీసులకు స్పందించకపోతే ప్రాపర్టీ సీజ్ చేస్తామని హెచ్చరించారు అధికారులు. రూ. 5లక్షలకు పైగా ఉన్న బకాయిల విలువ ఏకంగా రూ.860 కోట్లు. జూబ్లీహిల్స్ లాండ్ మార్క్ ప్రాజెక్ట్ బకాయి విలువ రూ.52 కోట్లు అని, ఎల్ అండ్ టీ మెట్రో రైలు బకాయి రూ.32 కోట్లు అని అధికారులు గుర్తించారు. హైదరాబాద్ అస్ బెస్టాస్ సంస్థ రూ.30 కోట్లు, ఇండో అరబ్ లీగ్ రూ.7.33 కోట్లు, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ రూ.5.50 కోట్లు, సోమాజీగూడలోని కత్రియా హోటల్ రూ.8.62 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ బకాయి పన్నులు చెల్లించాలని తెలిపారు. వీరంతా తాము జారీ చేసిన రెడ్ నోటీసులకు స్పందించాలని, లేకుంటే ఆస్తులను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ బకాయిల లిస్ట్ సిటీ జనాలు నివ్వెరపోతున్నారు. తాము వెయ్యి, రెండు వేల ఇంటి పన్ను కట్టకుంటే అధికారులు నానా యాగీ చేస్తారని, మరి కోట్ల రూపాయల బకాయిలు ఉన్న వారికి నెమ్మదిగా నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు.

# అంతు పట్టని దళపతి వ్యూహం



హైదరాబాద్ : నెలల లాంగ్ రెస్ట్ తర్వాత గులాబీ బాస్ జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో మీటింగ్ పెట్టారు. ఇంత చేసి భవిష్యత్ పై దిశానిర్దేశం చేస్తారని చాలా మంది గులాబీ లీడర్లు అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం తెలంగాణ ఉద్యమ చరిత్ర, బీఆర్ఎస్ పాత్రపై గంటలు గంటలు మాట్లాడారు. మళ్లీ సెంటిమెంట్ రగిల్చి లాభపడే ఉద్దేశమే తప్ప.. భవిష్యత్ లో ఏం చేద్దాం.. ఎలా ముందుకెళ్దాం అన్న పాయింట్లు లేకుండా పోయాయన్న వాదన వినిపిస్తోంది. ఆత్మ స్తుతి, పరనింద ఇదేనా గులాబీ బాస్ కొత్త సందేశం మరోసారి తెలంగాణ ఉద్యమ చరిత్ర, అందులో కేసీఆర్ పాత్ర, సెంటిమెంట్ చుట్టూనే మ్యాటర్ మొత్తం తిప్పారు. పార్టీ నేతలతో మాట్లాడిన స్పీచ్ లో ఎక్కువ దానికే కేటాయించారు. ఎక్కడైనా చేసిన పని గెలిపిస్తుంది. నిలబెడుతుంది. ఇంకా ఎన్నాళ్లు సెంటిమెంట్ ను పట్టుకుంటారన్న విమర్శలను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు. ఇంత చేసి గత పదేళ్లలో ఉద్యమకారులకు కేసీఆర్ ఏపాటి గౌరవం ఇచ్చారన్న ప్రశ్నలు వచ్చి పడుతున్నాయ్.రాకరాక జనంలోకి వచ్చి పార్టీని ఎలా జనంలోకి తీసుకెళ్లాలన్న విషయంపై దిశానిర్దేశం చేసుకోవాలి. కానీ విస్తృతస్థాయి మీటింగ్ లో అలా జరగలేదు. ఏదో అనుకుని ఇంకేదో చెప్పారా.. అన్న టాక్ ఇంటర్నల్ గా నడుస్తోంది. తమ పాలన భేష్, కాంగ్రెస్ పాలన బేకార్ అన్నట్లుగా మాట్లాడారు. అన్ని రంగాలు పడకేశాయన్నారు. అన్ని వర్గాల వారు రోడ్డున పడ్డారన్నారు. ప్రతిపక్ష నేతగా ఇవన్నీ రొటీన్ డైలాగ్స్. అయితే కొంత వరకైనా కనెక్ట్ అయ్యేలా ఉండాలి కదా అన్న పాయింట్ ను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఏ పొజిషన్ లో ఉంది. అన్నది కేసీఆర్ చూసుకోవడం లేదా అన్న పాయింట్ కూడా చర్చకు వస్తోంది. నడిపించే నాయకుడు జనానికి దూరంగా.. ఉంటే నష్టం ఎవరికి అన్నది కూడా ఆలోచించడం లేదా అంటున్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి.. ప్రభుత్వం ఏవైనా తప్పులు చేస్తే నిలదీయడం, ఎండగట్టడం, సలహాలు ఇవ్వడం వంటివి కూడా చేయకపోతే ఎలా అన్న పాయింట్ కూడా తెరపైకి వస్తోంది. అంతెందుకు కులగణనలో పాల్గొనకుండా తిరిగి ఆ సర్వేపైనే విమర్శలు చేయడం.. ఇవన్నీ జనం అబ్జర్వ్ చేసే అంశాలే. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ మరింతగా పడిపోయింది. తమకు తెలంగాణలో తిరుగే లేదు అనుకున్న గులాబీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు సున్నా. ఇది ఎవరూ ఊహించలేదు. అయితే రాష్ట్రంలోనే ఓడారు.. ఇక ఎంపీ సీట్లు గెలిపించడం ఎందుకని జనం దూరం పెట్టేశారు. ఇప్పుడు ఏకంగా ఆదిలాబాద్-నిజామాబాద్- కరీంనగర్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి వరుసగా పోటీ పెట్టకపోవడం కూడా వేరే సిగ్నల్స్ ను పార్టీ శ్రేణుల్లోకి, జనంలోకి తీసుకెళ్తోందిఅంతెందుకు ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోనే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇలా సొంతంగా ప్రాతినిథ్యం వహించే చోట కూడా అభ్యర్థిని పెట్టి తమ స్టామినా ఏ పొజిషన్ లో ఉందో చూసుకోవాల్సిన టైంలో అస్త్ర సన్యాసం ఏంటన్న ప్రశ్నలకు కూడా తాజా మీటింగ్ లో జవాబు రాకుండా పోయింది. బీఆర్ఎస్ టిక్కెట్ వస్తుందని నమ్ముకున్న రవీందర్ సింగ్ లాంటి లీడర్లు.. ఇండిపెండెంట్ గా నామినేషన్లు వేసుకున్నారు. ఇదేనా గులాబీ బాస్ తమ లీడర్లు, క్యాడర్ కు ఇచ్చుకునే సందేశం?సో తిరిగి పుంజుకున్నాం.. జనంలోనే ఉన్నాం.. అని చెప్పుకోవాల్సిన పోటీలో దూరం ఉండడం గులాబీ పార్టీకి చాలా నష్టం చేసే అంశం. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఫాంహౌజ్ సీఎం అన్న ప్రచారం జరిగి అది ఓటమికి దారి తీసింది. ఇప్పుడు కూడా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధ్యక్షుడిగా ముందుండి నడపాల్సిన టైంలో ఏకంగా 7 నెలల గ్యాప్ తర్వాత ఫాంహౌజ్ నుంచి బయటకు వచ్చారు. ఇలా జరిగితే క్యాడర్ లో జోష్ పెరిగేదెలా.. లీడర్లలో ఉత్సాహం వచ్చేదెలా అన్నది గులాబీ పార్టీలో ఇంటర్నల్ గా జరుగుతున్న డిబేట్. పనిలో పనిగా కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్ అంటూ, ఆయన ఫాంహౌజ్ లో పర్మినెంట్ గా రెస్ట్ తీసుకుంటేనే బెటర్ అని కౌంటర్లు కూడా ఇస్తున్నారు.అయిపోయిందనుకున్న పార్టీలు లేచాయి. లేచిన పార్టీలు పడిపోయిన సందర్భాలు చరిత్రలో ఉన్నాయి. అయితే తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ స్పేస్ ను బీజేపీ క్రమంగా ఆక్రమిస్తూ వస్తోంది. ఇది ఆ పార్టీకి అన్నిటి కంటే పెద్ద సవాల్. అలాంటి విషయాలపై దిశానిర్దేశాలు లేకుండా పోవడమే పెద్ద మైనస్ అన్న టాక్ ఆ పార్టీలోనే వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 ఎంపీ సీట్లున్నా నిధులు తేలేదన్నారు కేసీఆర్. మరి అదే అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లి.. ఎన్నిసార్లు ప్రధానిని కలిశారన్న పాయింట్ వినిపిస్తోంది. అటు కృష్ణా జలాలను కాపాడుకోవడం తెలియట్లేదన్నారు. మరి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సంగమేశ్వరం పనులు జరుగుతుంటే ఏం చేశారన్న ప్రశ్న తెరపైకి వస్తోంది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన చోట్ల బైపోల్స్ రావడం ఖాయమే అంటున్నారు కేసీఆర్. బైపోల్స్ కు పోటీ చేసే ఉత్సాహం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లేదా.. ధైర్యం చాలట్లేదా.. గతంలో బలం ఉన్నా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ఎందుకు లాగేశారన్న ప్రశ్నలకు జవాబులు లేవు.పార్టీ పని అయిపోయిందని సొంత పార్టీ వాళ్లే ప్రచారం చేయడంతోనే పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని కేసీఆర్ మీటింగ్ లో అన్నారు. కానీ అక్కడ జరిగింది నిజంగా అదే ఫ్యాక్టరా.. అంటే కాదన్న జవాబు వస్తోంది. మరోవైపు కేసీఆర్ పవర్ లో ఉన్నప్పుడు కేంద్రంతో అంటీ ముట్టనట్లు ఉండడం, ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినా కనీసం వెళ్లి కలవకపోవడం, అలక పాన్పు ఎక్కడం, ఎడమొహం పెడమొహం అన్నట్లుగా డీల్ చేయడం ఇవన్నీ జరిగాయి. కేంద్రంతో గట్టిగా కొట్లాడలేదు.. అడగాల్సినవి అడగలేదు. ఫాలోఅప్ చేయాల్సినవి చేయలేదు.. మరి వచ్చేవి ఎలా వస్తాయన్న ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది.ఇంత చేసి తాజా విస్తృతస్థాయి మీటింగ్ లో గులాబీ బాస్ బీజేపీపై ఒక్క మాట కూడా మాట్లాడలేదంటున్నారు. ఇంతకు ముందు కూడా బీజేపీని పెద్దగా టార్గెట్ చేయడం లేదు. బీజేపీ ఇప్పుడు బీఆర్ఎస్ కు డేంజర్ గా మారింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకే వెళ్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లోనే ఇది క్లారిఫై అయింది. అలాంటప్పుడు బీజేపీ విషయంలో సాఫ్ట్ గా ఉంటే ఇంకా సమస్యలు ఎదురవుతాయి. కానీ కేసీఆర్ మాత్రం బీజేపీని టార్గెట్ చేసే పరిస్థితిలో కూడా లేరంటున్నారు.


## గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గా గొల్లపెల్లి సత్యం

ఎండపల్లి, ఫిబ్రవరి 23 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన గొల్లపల్లి సత్యం గౌడ్ ను గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనట్లు నియామక పత్రం విడుదల చేసిన దొనికేని క్రిష్ణ తెలిపారు పాలకవర్గాన్ని



ఎన్నుకున్నట్లు ఈ పాలకవర్గం ఒక సంవత్సరం పాటు కాలపరిమితి ఉంటుందని ఒకవేళ ఈ పాలకవర్గం అందరికీ అనుకూలంగా చేసినట్లయితే ఇంకా ఒక సంవత్సరం పొడిగించవచ్చని తెలిపారు నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన గొల్లపెల్లి సత్యం మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కు ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ముందుంటానని ఆయన తెలిపారు రాష్ట్ర అధ్యక్షులుగా గొల్లపెల్లి సత్యం గౌడ్ ఉపాధ్యక్షులుగా వసంత రెడ్డి, సముద్రాల తిరుపతి, కడారి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా అయిలేని అనిల్ గౌడ్ గౌరవ ఉపాధ్యక్షులు దారం సత్తయ్య, జాడి మల్లేశం కార్యదర్శి చిట్ల మధు కార్యవర్గ సభ్యులుగా భుక్య దేవిలాల్, ముచ్చర్ల మహబూబ్, లింగాల బాబు, పిండి మహేష్, వేముల శంకర్, నాగంపేట బాలరాజు గౌడ్, ఎలకపల్లి శ్రీనివాస్, సలీం ఖాన్, జింక అనిల్ లు ఎన్నికైనట్లు తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసుమంచి జర్నలిస్టులు



పాలేరు ఫిబ్రవరి 23( ప్రజా కలం న్యూస్) ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని ఆదివారం నాయుడిపేట బైపాస్ లోని ఓ పంక్షన్ హాల్ జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరైనా కూసుమంచి జర్నలిస్టులు నీవు దంపతులను ఆశీర్వదించారు. కూసుమంచి మండలం గురువాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి రమాదేవి కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, గరిణి నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, కొలికపొంగు సతీష్, మాతంగి భార్గవ్, వేముల జనార్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదం



పాలేరు ఫిబ్రవరి 23( ప్రజా కలం న్యూస్ ) పాలేరు ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహానికి, కోదాడలో జరిగిన మైసా శంకర్ కుమారుని వివాహానికి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పాలేరు ఫిబ్రవరి 23( ప్రజా కలం న్యూస్)

పాలేరు ఆదివారం, కూసుమంచి మండలం పరిధిలోని పెరిక సింగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుస్సా.మాధవ్ రెడ్డి, తండ్రి గారైన బుస్స.పుల్లారెడ్డి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకి శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు దేగల.మాల్సూర్,బెల్లంకొండ.కిరణ్,భూపాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మేడిపల్లి ఫిబ్రవరి 23 (ప్రజా కలం ప్రతినిధి)

మేడిపల్లి మండల కేంద్రంలోని PNR గార్డెన్స్ లో పట్టభద్రుల ఎమ్మెల్సి సన్నాహ సమావేశంలో పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సి ఎన్నికల ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భూపతి రెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి మేడిపల్లి మండల పట్టభద్రులకు మరియు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జీవన్ రెడ్డి ని ఎలా అయితే కష్టపడి గెలిపించామో అలానే నరేందర్ రెడ్డి గెలిపించాలని కోరారు పట్టభద్రులు మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత గా వేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారు.అన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటు వేసే ప్రతి ఒక్కరు విద్యావంతులు తమ ఓటును సక్రమంగా వినియోగించుకుంటారని ఆ క్రమంలో ప్రజల కోసం విద్యాల కోసం పాటుపడే అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ని మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలా మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాజీ %గ్రూజ% కుందరపు జలంధర్ మాజీ %వీగా% మాకిలి ఇజ్రాయిల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మ్యాదరి లాజర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి మాజీ సర్పంచ్లు రాజగౌడ్ వెలమ నవీన్ రెడ్డి లచ్చునయక్ దువస్స గంగాధర్ దాసరి గణేష్ అన్ని విభాగల చైర్మన్లు వైస్ చైర్మన్లు..కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు ఉమ్మడి మేడిపల్లి మండల పట్టభద్రుల ఓటర్లు పాలొన్నారు..

# ప్రసన్న హరికృష్ణకు మా మద్దతు

### - ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్- గురుదక్షణ

పెద్దపల్లి,ఫిబ్రవరి 23:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టమధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణకు మా మద్దతు ఇస్తున్నట్లు ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ తెలిపారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్,మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని తెలిపారు.గత ఐదు నెలలుగా మంచిర్యాల,చెన్నూరు,బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, మంథనిలోని గురువులతో సమావేశాలు నిర్వహించి, అందరి అభిప్రాయాలతో తమ మద్దతు ప్రసన్న హరికృష్ణకేనని నిర్ణయించామన్నారు. ప్రైవేట్ గురువులకు



ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరికృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ అన్నారు.ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ,ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు.


# హనుమకొండ జిల్లా నూతన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక



హనుమకొండ ఫిబ్రవరి 23 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ రెవెన్యూ గెస్ట్ హౌస్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ తో పాటు నూతన హనుమకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్, ఉమ్మడి వరంగల్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ సభ అధ్యక్షత వహించారు.ఎన్నిక ప్రక్రియలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి అడ్వకేట్ ఎం రాజేందర్ ప్రకటించారు.ఈ ప్రక్రియను ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ కుమార్ ప్రధాన కార్యదర్శి బి .వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లాకు సంబంధించిన తొమ్మిది క్లబ్ లకు చెందిన 18 మంది ఓటర్లు సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని బలపరచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ హనుమకొండ జిల్లా నూతన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ పాలకవర్గంలో ప్రెసిడెంట్ గా మల్లారెడ్డి ఉపాధ్యక్షులుగా యాదగిరి ప్రధాన కార్యదర్శిగా రడం శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా అనిత కోశాధికారిగా లక్ష్మణ్ కార్యనిర్వాహక సభ్యులుగా లాజర్సు దయాకర్ అనిల్ రూప ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి ఎం రాజేందర్ కుమార్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ప్రసాద్ రావు ఈశ్వర్ కుమార్ కుమారస్వామి రమేష్ రాము తిరుపతిరెడ్డి రాజేందర్ సాత్విక్ తో పాటు సీనియర్ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులను అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందించిన వున్నం బ్రహ్మయ్య



పాలేరు ఫిబ్రవరి 23( ప్రజా కలం న్యూస్ )

నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఆదివారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సహకారంతో రాష్ట్రంలో బిఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలిచే కార్యక్రమాన్ని పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య అన్నారు. గువ్వల గూడెం గ్రామానికి చెందిన కీ?శే? మాతంగి అశోక్,ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారికి బిఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల రూపాయల చెక్కును. పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, నేడు నేలకొండపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో వారి తండ్రి . మాతంగి దుర్గాప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి 'నేనున్నా'నంటూ మన బి ఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ,వంగూరి మహేష్,గుగులోతు నాగయ్య, బొల్లికొండ వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే పట్టా భూమి

# అక్రమ రిజిస్ట్రేషన్..?

### - బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

పాలేరు ఫిబ్రవరి 24( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం రూరల్ ఆదివారం రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్. పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు ఖమ్మం, ఫిబ్రవరి 23 : తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్




పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ళ స్థలాలతో పాటు, ఇండ్లు మంజూరు చేయాలి

### - కూసుమంచిలో ఘనంగా ఉద్యమకారుల సమావేశం..

పాలేరు ఫిబ్రవరి 23 ( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని ఆదివారం తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఉద్యమకారుల త్యాగాలు , బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు అండగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య కోరారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో ఉద్యమకారుల జేఏసీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉండే తెలంగాణ ను అప్పుల తెలంగాణగా మార్చడమే కాకుండా తెలంగాణ ద్రోహులను అందలమెక్కించి , ఒక నియంతగా అప్రజాస్వామిక ధోరణిలో మాజీ సీఎం కేసీఆర్, హౌటిఆర్ఎస్ పరిపాలన ను ఉందన్నారు. తెలంగాణ ను వ్యతిరేకించిన వారిని పక్కనేసుకుని, పదవులిచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాస్వామ్య కవాదులను మర్చిపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు టిఆర్ఎస్‌కు అదో గతి పట్టించిన పరిస్థితి తెలంగాణ లోనే ఉందన్నారు. మేనిఫెస్టోలో పలు హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 15 మాసాలు దాటిన పూర్తిస్థాయిలో హామీల అమలుకు ప్రయత్నాలు చేయకపోవడం దారుణమన్నారు. టిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కాలయాపనతో హామీల అమలుపట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే టిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కూడా అధోగతి పాలు కావడం ఖాయం అన్నారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఎంతో కృషి చేశారని, నాడు కాంగ్రెస్ పార్టీ, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటా మని హామినిచ్చారని, ఆ హామీలు అమలు కోసం ఉద్యమకారులు యాచించాల్సిన పరిస్థితిని కల్పించోద్దని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా కొనసాగిన ఉద్యమాలు, పోరాటాలు ,కొన్ని వందల మంది ఆత్మబలిదానాలు ,కోట్లాదిమంది ఆకాంక్షలు ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఆ ఉద్యమం చేసిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానంతో సహా తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు గత ఎన్నికలలో తమ మేనిఫెస్టోలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. ఇప్పటికీ సమయం మించి పోలేదని ... తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఇస్తామన్న 250 గజాల స్థలాలను , పెన్షన్లను పంపిణీ చేసేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు, అదేవిధంగా దీనిపై టైం బాండ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి విజయతీరాలు చేరవేయాలంటే ఉద్యమకారుల తోపాటు ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం సాగిన దానికి కారణం కేవలం భౌతిక తెలంగాణ మాత్రం కాదని అది ఒక సామాజిక తెలంగాణ కుల, సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసమే



సకలజనులు ఉద్యమంలో పాలుపంచుకున్నారని, ఉద్యమ ఫలితాలు కూడా వారికి దక్కాలని , తెలంగాణ ద్రోహులకు ఎంత మాత్రం కాదని తెలిపారు. టిఆర్ఎస్ తరహాలో కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వెళ్తే ...తగ్గిన ఫలితం అనుభవించక తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు అంశంపై గత 15 మాసాలుగా ఎలాంటి కార్యాచరణ ప్రారంభించకపోవడంపై తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ... ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ ఉద్యమకారులు శ్రీకారం చుట్టే పరిస్థితిని కల్పించక పోవడమే కాంగ్రెస్ పార్టీకి మంచిదని హితవు పలికారు. అనంతరం పమ్మి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటాపాటా అందర్ని అలరించింది. తెలంగాణ ఉద్యమ పాటలతో పంక్షన్ హాల్ దద్దరిల్లింది. గద్దర్ వేషధారణలో పాటలో అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు అన్వర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల్జా రెడ్డి, డిజిటల్ మీడియా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కోశాధికారి చంద్రన్న ప్రసాద్, కళాబృందం రాష్ట్ర నాయకులు పాలకుర్తి కృష్ణ, అంబాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేయాలి



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజా కలం) నగర వ్యాప్తంగా పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఆయా బృందాలకు ఇచ్చిన టార్గెట్లను త్వరగా పూర్తి చేయాలని, సకాలంలో విధులకు హాజరుకావాలని సూచించారు.

## యువతిపై సామూహిక అత్యాచారం:

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజా కలం) ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి ఓ యువతిపై యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన వెలుగుచూసింది. స్థానికుల కథనం ప్రకారం.. బాధితురాలితో ఉన్న మరో యువతి ఘటనాస్థలి నుంచి పారిపోయి గ్రామస్థులకు విషయం చెప్పడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. యువతులను నిజామాబాద్ నుంచి కారులో తెచ్చారని, మద్యం మత్తులో ఉన్నారని సమాచారం.

## ఎల్లమ్మకు బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (ప్రజా కలం) నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టలోని ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ పాల్గొని బోనం సమర్పించారు. పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల్లో పర్యటించనున్న సీఎం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 23:


పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేపథ్యంలో రాష్ట్ర




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఆయా జిల్లాల్లో పట్టబద్రులతో ఆయన సమావేశం కానున్నారు. ఉదయం 11:00 గంటలకు హెలికాప్టర్ ద్వారా బేగంపేట నుంచి బయలుదేరనున్న సీఎం 11:45 కు నిజామాబాద్ కు చేరుకుంటారు. 11:50 నుంచి 1:30 గంటల వరకు భూమారెడ్డి కన్వెన్షన్ లో పట్టభద్రులతో నిర్వహించనున్న సమావేశంలో ఆయన పాల్గొంటారు. 1:35 గంటలకు నిజమాబాద్ నుంచి మంచిర్యాల బయలుదేరుతారు. మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మీటింగ్ ల అనంతరం 6:00 తిరిగి బేగంపేటకు చేరుకోనున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా ఎమ్మెల్యే

**-ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం ఏర్గట్ల లో నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే**



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 23:

ఎమ్మెల్సీ పట్టబద్రుల పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న ఆయన ఏర్గట్లలో ఆదివారం పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టభద్రులతో ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ముస్లిం మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

మల్కాజిగిరి,ఫిబ్రవరి 23(ప్రజా కలం ప్రతినిధి): విద్యావంతులైన నిరుద్యోగ ముస్లిం మైనారిటీ యువతి, యువకులకు మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉపాధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వంశిక ఎడ్యుకేషనల్



సొసైటీ నిర్వాహకులు కోటి ప్రభాకర్ తెలిపారు.ఆసక్తి గలవారు 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి కులం, ఆదాయం,విద్యార్హత ఆధార్, రేషన్ కార్డు,మూడు పాస్ పార్టీ సైజ్ ఫోటోలతో శిక్షణకు హాజరు కావచ్చునని తెలిపారు.మూడు నెలల శిక్షణ పూర్తయిన అనంతరం ప్లేస్ మెంట్ తో పాటు ప్రభుత్వ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు.నార్త్ కమల నగర్ లోని కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం పైన ఉన్న వంశీక ఎడ్యుకేషనల్ సొసైటీలో 'డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్' (డిఎంఎం) కోర్సులో ఇంటర్ డిగ్రీ అర్హత కలిగిన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆసక్తి కలిగిన వారు 93461 85524,80086 23330లలో సంప్రదించాల్సిందిగా వారు సూచించారు.

### నందిగామ మండల చెర్ల అంతిరెడ్డి గూడలో నూతన శివ చత్రపతి శివాజీ

## విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్

**- విగ్రహ దాత బీసీ సంఘం అధ్యక్షులు మద్దూరు అశోక్ గౌడ్**



(నందిగామ జనవరి 23 ప్రజా కలం ప్రతినిధి)

నందిగామ మండల చెర్ల అంతిరెడ్డిగూడా గ్రామంలో నూతన శివ చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. చర్ల అంతిరెడ్డి గూడా గ్రామస్తుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ విగ్రహాన్ని స్థానిక షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ.. చత్రపతి శివాజీ మహారాజ్ అలనాటి రాజకీయాలపై హిందూ రాజనీతి దురంధరుడు. స్వర్ణ రత్న శ్రీపతి.న్యాయంకలరణ మండితుడు . శస్త్ర హస్త్ర శాస్త్ర పరంగా పండితుడు. రాజనీతి దురంధరుడు. క్షత్రియ కుల వంశస్థుడు రాజ శివ చత్రపతి మహారాజు ఒంటరిగానే దండెత్తి విజయాలు సాధించిన మహనీయుడు ఆ మహనీయుడు ఇందు సామ్రాజ్య సార్వభౌముడు అని కొనియాడారు. ఒక లక్ష్యం కోసం సామాజిక తత్వం కోసం పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ చరిత్రను కూడా కొన్ని రాజకీయలు దుష్టశక్తులు తమకు అనుకూలంగా రాజకీయ స్వార్థం కోసం ఆయన పేరును మలుచుకుంటున్నారని యువతకు సూచించారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మస్థాపనకై చత్రపతి శివాజీ ప్రస్థానం అన్ని వర్గాలను ప్రేమించారని, గౌరవించారని చరిత్రలో అందరికీ ఆయన సమన్యాయం చేసిన చరిత్ర ఉందని, ఏ వర్గాన్ని ఆయన కించపరచలేదని, ఆత్మగౌరవం కోసం చత్రపతికి జరిగిన అవమానం కోసం ఆయన ఆనాటి మొగలు రాజులపై దండెత్తి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని. అయితే కొన్ని మతతత్వ రాజకీయ కుట్రలు చేస్తూ ఆయనను ఒక వర్గానికే అంటగడుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. చత్రపతి శివాజీ అందరివాడని ఆయన ఆలోచనలు, ఆశయాలు మానవాళి అందరికీ ఉపయోగమని ఎమ్మెల్యే వీర్లపల్లి అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగరంగ వైభవంగా వీర శివ చత్రపతి శివాజీ ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. ఎమ్మెల్యే శంకర్ ను గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు..

### అక్రమ ఎర్రమట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు,

## మూడు టిప్పర్లు,రెండు జేసిబి లు సీజ్

వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 23(ప్రజాకలం ప్రతినిధి )

అనుమతులు ఎర్ర మట్టి అక్రమ రవాణా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు చేశారు.ఎం ప్రశాంత్ వర్ధన్,ఎస్సై టాస్క్ ఫోర్స్.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం తో మోమిన్ పేట్, నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్, లారీలు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చెయ్యడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలియజేయడం జరిగింది. అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరం పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర మట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు , ఒక జేసీబీ ని సిజ్ చేసి మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. నవాబ్ పేట్ పోలీస్




స్టేషన్ పరిధిలోని అర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు ఎర్రమట్టి తరలిస్తున్నా టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్సై ఎం ప్రశాంత్ వర్ధన్ తెలిపినారు.

## ముంబైలో సంత్ గాడ్గేబాబా జన్మదిన వేడుకలు



ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 23:

ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్), మహాలక్ష్మి దొబిఘట్ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంత్ గాడ్గేబాబా 149వ జన్మ దిన వేడుకలు ముంబై జాకబ్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు.ఈ శుభ సందర్భంగా తెలుగు రజక సంఘం- అంటాప్ హిల్ అధ్యక్షులు నడిగోటి వెంకటేష్ గారికి కల్లూరి మల్లేష్ గారు "అభినవ బుద్ధుడు అంబేద్కర్ గురువు సంత్ గాడ్గెబాబా" అనే గొప్ప గ్రంథాన్ని భేటీగా ఇవ్వగా, ఆంటాప్ హిల్ కన్వీనర్ బొమ్మపాల వెంకటేష్ కు మహాలక్ష్మి దోభిఘాట్ రజక సంఘం ప్రముఖులు తడకపెల్లి నరేష్ గారు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. అనంతరం పలు సంఘాల ప్రతినిధులు గాడ్గేబాబా జీవిత చరిత్రను సవిస్తరంగా వివరిస్తూ ఆయన హేతువాద దృక్పథాన్ని తామందరం అలవర్చుకోవాలని, ఆయన మానవీయ ఆశయాలను ఆచరణలో పెడదాం అంటూ శపథం చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో ఆద్ర సేవా ఫౌండేషన్ కు చెందిన బందరాం రమేష్, భోగ హరికృష్ణ పద్మశాలి, కార్మిక నేత చౌవల్ రమేష్, నరపాక లక్ష్మణ్, దొభిఘాట్ నాయకులు యానాంపల్లి బాలకృష్ణ, ప్రవీణ్ కాన్రాజ్, కమ్మర్పల్లి రమేష్, న్యావనంది రాజేష్, ఎంటీబిఎఫ్ నేతలు చాంద్ అహ్మద్, డి.రాజు మహారాజ్, భీంరత్న మాలజీ, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా

## బహిరంగ చర్చకు ముత్యాల సునీల్ రెడ్డి సిద్ధమా..?

**- ఇసుక విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు చేసిన ముత్యాల సునీల్ రెడ్డికి సవాలు విసిరిన ఏర్గట్ల బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 23:

ఏర్గట్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సమావేశమయ్యారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం%ఉ%మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ...బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి ఫెస్బుక్ వేదికగా చేసుకుని మా పార్టీపై,నాయకుడిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని,మా ప్రభుత్వ హయాంలో 6 వేలకు ఒక ట్రాక్టర్ ఇసుకను ప్రజలకు అమ్ముకుని సొమ్ముచేసుకున్నట్లు పదే పదే ఆరోపణలు చేస్తున్నారని,ఇసుక విషయంలో మా ప్రభుత్వ పాలన సమయంలో అవినీతి జరిగిందో ఇప్పుడు అవినీతి జరుగుతుందో తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ పాలన కాలంలో ప్రజలకు ఇసుక అవసరం ఉంటే ఎమ్మార్వో ద్వారా,ఆర్డీవోకు అర్జీ పెట్టుకుని ప్రజలు ఇసుక వే బిల్లులు తెచ్చుకున్నారని,ప్రస్తుతం లాగా 34 వే బిల్లులకు 300 ట్రాక్టర్ల ఇసుకను అక్రమ రవాణా చేయలేదని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.మా కార్యకర్తల ఇసుక ట్రాక్టర్లు మాత్రమే నడవాలని నువ్వు హుకుం జారీ చేయడం వెనుక మతలబు ఏంటో అర్థం కావడం లేదని అన్నారు.అసలు ఇసుకకు నీకు



సంభంధం ఏంటని,ప్రజలకు ఇసుక అవసరం ఉంటే నేరుగా ఎమ్మార్వోను కలిసి,ఆర్డీవో ద్వారా అనుమతులు తెచ్చుకుంటారని, నీవు ఇసుక వ్యాపారం చేసుకోవాలంటే చేసుకో గాని,మా నాయకుల మీద,పార్టీ మీద అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ..ఊరుకోబోమని హెచ్చరిస్తున్నామని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో ఇసుకను తీస్తూ...పైగా మాపై ఆరోపణలు దొంగనేపోయిదొంగా దొంగాఅనిఅర్సినట్టువుంది. సంవత్సరం నుండి సంయమనం పాటించామని అనవసర ఆరోపణలు చేస్తే చూస్తూ సహించబోమని హెచ్చరిస్తున్నం.. గత ప్రభుత్వాలయంలో ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఎవరు వేబీలు తెచ్చుకున్న ఇంటి నిర్మాణ యజమానులే నేరుగా ట్రాక్టర్లు పెట్టుకొని పోసుకున్నారు అన్న విషయం గ్రహిస్తే మంచిది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నీలగిరి వార్త రిపోర్టర్ మహేందర్ ను

## పరామర్శించిన పామేన భీమ్ భరత్



వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 23(ప్రజా కలం ప్రతినిధి ) గత రెండు నెలలుగా వికారాబాద్ జిల్లా నీలగిరి వార్త రిపోర్టర్ దేవరంపల్లి మహేందర్ అనారోగ్య బాధపడుతున్నాడని తెలుసుకొని. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ తన నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.వారికి కొంత ఆర్థిక సహాయం చేశారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్న నాకు ఫోన్ చేసి మాట్లాడగలవని ధైర్యం చెప్పడం జరిగింది. ఇక మీద ఎలాంటి సమస్యలు వున్నా వైద్య సహాయం అందిస్తానని ధైర్యం కల్పించారు.ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ గణపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-ఆర్మూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బోధన్,మహబూబాబాద్ ఎమ్మెల్యేలు**

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 23:

ఆర్మూర్ పట్టణ కేంద్రంలో పివిఆర్ హొటల్ మరియు మామిడిపల్లిలో పట్టభద్రులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి మరియు పట్టభద్రుల ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హొంధన్ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి మరియు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు




పాల్గొన్నారు. బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మరియు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ బుకియా మురళి నాయక్ మాట్లాడుతూ...

**పట్టభద్రులారా మీ ఓటు వృధా చేసుకోకండి..**

ఈ సందర్భంగా పట్టభద్రులరా మీరు గత ప్రభుత్వ హయం లో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం చేయలన్న తపనతో చూసి చూసి విసుగూ చెంది ఎంతో మంది విద్యార్థులు తమకు ఈగ ఉద్యోగాలు రావు అని తమ ప్రాణాలను తీసుకున్న విషయం మీకు తెలిసిందే.కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారం లో కి వచ్చి సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగ నియామకాలు ఇచ్చి నిరుద్యోగ యువతకు అండగా నిలిచిన ప్రభుత్వం అంటే అది మన రేవంత్ అన్న ప్రభుత్వం..దయచేసి ఎన్నికల్లో వచ్చి మాయ మాటలు చెప్పే బీజేపీ, బిఆర్ఎస్,నాయకుల మాటలు నమ్మి మీ బంగారు భవిష్యత్తు నీ నాశనం చేసుకోకండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ అన్నకి ఓటు వేయండి మీకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పట్టభద్రుల సమాస్యలకై కొట్లాడే నరేందర్ అన్నని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించసిందిగా కోరుతున్నాను.. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ నారా చంద్రబాబు ఆర్మీ మున్సిపల్ మాజీ చైర్మన్ పండిట్ పవన్ నిజాంసాగర్ కెనాల్ మాజీ చైర్మన్ ఎలా సాయి రెడ్డి ఆర్మూర్ నందిపేట్ మాట్లూర్ ఆలూరు లోకేశ్వర్ మండలాల అధ్యక్షులు,స్థానిక మాజీ కౌన్సిలర్ రవి గౌడ్,మార్కెట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్,జీవన్,మాజీ కౌన్సిలర్ కాశీరం,నియోజక వర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంధనా ఆదా అవగాహన కోసం సైకిల్ యాత్ర




మల్కాజిగిరి,ఫిబ్రవరి 23, (ప్రజా కలం ప్రతినిధి) కుషాయిగూడలోని ఎన్ఎస్ఐసీ బిజినెస్ పార్క్ లో గెయిల్ ఆధ్వర్యంలో సైక్లోథాన్ సైకిల్ మారథాన్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గెయిల్ చీప్ జనరల్ మేనేజర్ దేవకాంత్ సిన్హా హాజరయ్యారు.ఈ సైకిల్ ర్యాలీ 5 కిలోమీటర్లు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సైకిల్ యాత్ర ఇంధన ఆదా కోసం చేస్తున్నామని,ప్రతీ ఒక్కరూ భవిష్యత్ తరాల కోసం గ్యాస్,ఆయిల్ తదితర ఇంధనాలను ఆదా చేయాలని కోరారు.ఈ సైక్లోథాన్ లో పెద్ద ఎత్తున గెయిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భగవంతుని కృపా కటాక్షలు అందరి పై ఉండాలి

నాగోల్,ఫిబ్రవరి23(ప్రజా కలం ) భగవంతుని కృపా కటాక్షలు అందరి పైన ఉండాలని నాగోల్ బీజేపీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ లో శ్రీ శివ ఆంజనేయ సహిత రామాలయం విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ



కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజలందరి పైన ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మయ్య, సెక్రటరీ వెంకట్ చౌదరి, ట్రెజరర్ భాస్కర్ రెడ్డి తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సారు కొబ్బరికాయలు కొడితే మురిసిపోయిన రైతులు..

# నేడు ఎండిపోయిన పంట పొలాలను చూసి ఏడుస్తున్న రైతులు..!

### మన్నె వారి పంపు గ్రామంలో మోరి నీళ్లతో పొలానికి నీరు పెడుతున్న రైతు






యాదాద్రి భువనగిరి: ఫిబ్రవరి 23( ప్రజా కలం ప్రతినిధి )

కాళేశ్వరం నుంచి వచ్చే నీరుతో భువనగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని, భువనగిరి నియోజకవర్గంలో వడపర్తి చెక్ డాం దగ్గర కుంకుమ పసుపుతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే ని చూసి మురిసిపోయిన భువనగిరి నియోజకవర్గ రైతులు, రెండు నెలలు కావస్తున్న సుక్క నీరు లేక ఎడారిగా మారిన భువనగిరి మండల పంట పొలాలు, వడపర్తి, హనుమాపురం, మన్నె వారి పంపు, తాజ్పూర్, గూడూరు రైతుల పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయి, నష్టపోతున్న రైతులు ఒకవైపు గిట్టుబాటు ధర రాక, రైతు భరోసా లేక, రైతు రుణమాఫీ కాక, భువనగిరి మండలంలోని ఏ రైతును కలిసిన, అడిగిన వారి కళ్ళల్లో నీళ్లు తప్ప మరొకటి లేదు అని తెలుస్తుంది, అవస్థలు పడుతున్న భువనగిరి నియోజకవర్గ రైతులు మన్నె వారి పంపు గ్రామంలో మోరి నీళ్లతో పొలం తడుపుతున్న రైతులు, ఇట్లాంటి పరిస్థితి పగవాడికి కూడా రావద్దు అంటున్న రైతులు, ప్రజా పాలన ప్రభుత్వం మార్పు తెస్తామని నమ్మ బలికిన నాయకులు రైతులను ఆదుకుంటారా..! నట్టేట ముంచుతారా.!! చూడాలి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు......

## ఆర్య వైశ్యులు వ్యాపారంతో పాటు రాజకీయ రంగంలో రాణించాలి:రమేష్ గుప్తా



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు రాజకీయ రంగంలో రాణించాలని ఆర్యవైశ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం చింతల్ డివిజన్ హెచ్ఎంటి మైదానంలోని పోచమ్మ దేవాలయం వద్ద చింతల్, కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విజయ్ గుప్తా ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్యవైశ్య సంఘం అన్ని విధాలుగా సహాయ సహకారం అందించాలని అందుకు సభ్యులందరూ తోడ్పాటుగా ఉండాలని తెలిపారు. ఆర్యవైశ్యులంతా ఐకమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఆర్యవైశ్య సంఘం నిరంతరం ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సమాజంలో ఆర్యవైశ్యులకు మంచి గుర్తింపు ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దామర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను


# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత:పుప్పాల భాస్కర్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని న్యూ శివాలయనగర్ లోని ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు తెలపవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. ఆలయ కమిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ముకుంద రావు, ఆకుల రాజకుమార్, ప్రసాద్ నాయుడు, డేవిడ్, గోపాల్, అంజన్యులు, మూర్తి, రాజు, రాకేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాలయ్య నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఒగ్గు కళాకారుల సంగీత వాయిద్యాల మధ్య అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. అమ్మవారి 21వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈకార్యక్రమంలో బాలయ్య నగర్ ప్రెసిడెంట్ నగేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్, గంగారాం, ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న, నాగరాజు,హన్మంత్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, షాకీర్, కృష్ణ యాదవ్, తాఫిక్, చోటు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

## పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



అడ్డగూడూరు /ఫిబ్రవరి 23(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి నర్సయ్య కుమార్తె శ్రావణి -వెంకటేష్ ల వివాహం ఆదివారం అడ్డగూడూరు మండల కేంద్రం లోని ఎంఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, పనుమటి అంజయ్య, కప్పల రాజేష్ గౌడ్, కేసారపు అంజయ్య, డీలర్ వెంకన్న, అల్వాల శంకర్, కంబాల వీరయ్య, కేసారపు రవి, పనుమటి బిక్షం, పనుమటి చంటి తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం



సిద్దిపేట జిల్లా ప్రజాకాలం ప్రతినిధి

ఫిబ్రవరి 23.రాయపోల్ మండల పరిధిలోని అనాజ్పూర్ గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులు ఘనంగా నిర్వహించి, చివరి రోజు ఆదివారం పెద్దమ్మ పెద్దిరాజుల వివాహం జరిపించారు. శతాధియుక్త, మహా బలాభిషేకం, అమ్మవారికి దుర్బలి, విశ్వరూప సందర్శనం, మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను వేద పండితులతో ఛాత్రోయుక్తంగా అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమని నిర్వహించడం జరిగింది. సాయంత్రం అమ్మవారికి గ్రామస్తులు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి మొక్కలు చెల్లించుకొని సమర్పించారు. అనంతరం పోతరాజులు వీరంగం, గావు వంటి కార్యక్రమాలు శివసత్తుల ఆటపాటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ ప్రారంభం



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 23.సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ఆదివారం శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ ను మాజీ సర్పంచ్ తిగుళ్ల లచ్చయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫంక్షన్ హాల్ బేగంపేట చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వివాహాలు, పేరంటాలు, పుట్టినరోజులు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి ఈవెంట్లను నిర్వహించడానికి అధునాతన హంగులతో అనువుగా ఉంటుందన్నారు. అందరికీ అందుబాటులో సరసమైన ధరలతో సకల వసతులు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిగుళ్ల స్వామి, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ్ మేరీ హై స్కూల్ వార్షికోత్సవం

### జాతీయ,అంతర్ జాతీయ స్థాయిలో రానిస్తున్న గల్లీ విద్యార్థులు



కంటోన్మెంట్ :ఫిబ్రవరి 24: ప్రజాకలం ప్రతినిధి

బోయిన్పల్లి సెంటర్ పాయింట్ వద్ద ఉన్న విజయ్ మేరీ హై స్కూల్ 40వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏ.పరశురాం, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆనంద్ బాబు, డాక్టర్ సంజీవరెడ్డి, బ్రహ్మకుమారి బి కే ఉమ ముఖ్య అతిథులుగా హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మార్కట్ కమిటీ చైర్మన్ ఆనందబాబు మాట్లాడుతూ ఈ స్కూల్ లో చదివిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎడిగారని వివరించారు. బస్తీ పిల్లలు %ఎవ%దిగేందుకు కారణం ఉపాధ్యాయులు,జన్మ తల్లిదండ్రులు అని స్పష్టం చేశారు. మేము చదువుకునే రోజుల్లో ఇటువంటి సదుపాయాలు లేవు, కానీ పట్టుదలతో చదివి గమ్యం చేరామని వివరణ ఇచ్చారు.

**పాఠశాల జీవితం బంగారు: ఏ.పరశురాం**

స్కూల్ డేస్ మన జీవితాంతం గుర్తు ఉంటాయి,మధురమైన రోజులని గుర్తుపెట్టుకొని చిరకాలం మన వెంటే ఉంటాయని పరుశురాం స్పష్టం చేశారు. ఇటువంటి మధురమైన మూమెంట్స్ జీవితం ఎప్పుడూ స్కూల్ డేస్ తర్వాత రావన్నారు. కాబట్టి స్కూల్ డేస్ కచ్చితంగా చదువుకుంటూ,ఎంజాయ్ చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. సమాజంలో ఫ్యామిలీ విలువలు కుటుంబ వ్యవస్థ, సమాజం పట్ల బాధ్యత సన్నగిల్లుతున్న ఈ రోజుల్లో పిల్లలకు సమాజం గురించి ఫ్యామిలీ ఇంపార్టెన్స్ వాళ్ళు చెప్పాల్సిన అవసరం స్కూల్ పై ఉందన్నారు. నేడు న్యూక్లియస్ ఫ్యామిలీస్ గా,చిన్న చిన్న కుటుంబాలు అయిపోవడం వల్ల పిల్లలకి మానసికంగా అన్ని నేర్చుకోవడం తగ్గుతుంది, కాబట్టి విద్యార్థి దశలోనే నేర్చుకుంటే జీవితాంతం ఫాలో అవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరు హక్కులు, బాధ్యతలు కూడా స్కూల్ లో నేర్పితే మన భారతదేశం ఉన్నత స్థాయికి చేరుతుందన్నారు. పిల్లల్ని టీచర్లు తీర్చిదిద్ది ఈ సమాజాన్ని ఎదుర్కొని ఈ నిలబడి బాగుపడేటట్టు తీర్చిద్దేది టీచర్లు మాత్రమే అన్నారు. మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు, పాఠాలు చెప్పిన టీచర్లకు మన కంటోన్మెంట్ కు మన దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.